

1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

కరీంనగర్, రాజన్న సిరిసిల్ల
జగిత్యాల, పెద్దపల్లి

శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికేనా కేబుల్ బ్రిడ్జి..?

- నాణ్యత ప్రమాణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- నాయకులతో కలిసి పరిశీలన..

8లో...



బ్యాంకు లావాదేవీలన్ని సంఘాల ద్వారా చేయడమే లక్ష్యం

ప్రతి ఒక్కరికి పంట రుణాలు ఇవ్వాలనేదే నాబార్డ్ ధ్యేయం

కమర్షియల్ బ్యాంకుకు ధీటుగా కేడీసీసీ

కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

8లో...





ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1291 కేంద్రాల ఏర్పాటుకు కసరత్తు

- రికార్డుస్థాయిలోనే వానాకాలం వరిసాగు
- మహిళా సంఘాలు, సొసైటీల ద్వారా పంట సేకరణ
- ధాన్యంసేకరణపై ఆయా జిల్లాల కలెక్టర్ల దిశానిర్ధేశం
- ఏర్పాట్లలో నిమగ్నమైన ఆయా జిల్లాల అధికారులు
- ఈ వానాకాలంలో 18లక్షలమెట్రిక్‌టన్నుల ధాన్యంసేకరణ లక్ష్యం

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఈ వానాకాలం (2023-24)కు సంబంధించిన వరి ధాన్యం కొనుగోలుకు ఉమ్మడి జిల్లా అధికారులు అంతా సన్నద్ధమయ్యారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం, ఆయా సేకరణ కేంద్రాలు, నిర్వహణకు అవసరమన సదుపాయాల కల్పనపై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈమేరకు ఆ ఏర్పాట్లు చేసే పనిలో సదరు శాఖల జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు. తొలుత వర్షాభావం, తరువాత అధికవర్షాలు సాగుపై ప్రతికూలంగా మారినా చివరి నిమిషం నాటికి అంచనా మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9.44లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఈ మేరకు 18లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందన్న అంచనా వేయగా ఆమేరకు కొనుగోలు చేసేందుకు 1291 కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఈసారి వానాకాలం సాగుపై ప్రకృతి నుంచి ప్రారంభంలో ప్రతికూల వాతావరణమే కనిపించింది. అయినప్పటికీ ఆగస్టు చివరి వరకు అనుకున్న అంచనా మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 9లక్షలా 44వేలా 884 ఎకరాల్లో వరి సాగైంది. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్‌లో 2.66లక్షలు, పెద్దపల్లిలో 2.01లక్షలు, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 1.74లక్షల ఎకరాల్లో వరి సాగైంది. ఇక నవంబర్ చివరి వారం కల్లా ఉమ్మడి జిల్లా మిగతా 2లో...



తీగల వంతెనకు ఏ ప్రమాదమూ లేదు

- కేవలం బ్రిడ్జిపై రోడ్డు జారిపోయింది
- కరీంనగర్ జిల్లా రోడ్లు, భవనాలశాఖ అధికారి ప్రకటన

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా కేంద్రంలో మానేరువాగుపై నిర్మించిన తీగల వంతెనకు ఎలాంటి ప్రమాదమూ పొంచి లేదని, కేవలం బ్రిడ్జిపై వేసిన తార్‌రోడ్డు జారిపోయి పెచ్చులూడిందని కరీంనగర్ జిల్లా రోడ్లు, భవనాల శాఖ అధికారి గురువారం ఒకప్రకటనలో తెలిపారు. టాటా ప్రాజెక్టు వారిచేత నిర్మించిన బ్రిడ్జి పనులు పూర్తిగా ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరిగిందని, ఆ కంపెనీ ఎన్నో ప్రతిష్టాత్మక నిర్మాణాలు దేశంలో ఎన్నో చేపట్టిందని తెలిపారు. కేవలం బ్రిడ్జిపై వేసిన తారురోడ్డు మాత్రమే రెండు, మూడు చోట్ల జారిపోయి పెచ్చులూడిందని పేర్కొన్నారు. అగ్రిమెంట్ నిబంధనల ప్రకారం పదేండ్లు బ్రిడ్జి మరమ్మతులు సదరు కాంట్రాక్టర్ చేస్తారని, తొలిగిన తారు వలన తీగల వంతెనకు ఎలాంటి సమస్యా తలెత్తదని తెలిపారు.



రక్తదానం చేస్తున్న పోలీసులు

పోలీసుల త్యాగాలు సమాజం మరవదు

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- ఫ్లాగ్ డే సందర్భంగా మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : విధి నిర్వహణలో కర్తవ్యమే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీసులను ఈ సమాజం ఎప్పటికీ మరువదని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ అన్నారు. గురువారం ఫ్లాగ్ డే సందర్భంగా సిరిసిల్ల పట్టణ పరిధిలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహజన్ మాట్లాడారు. ప్రజల ధన మాన ప్రాణాలను కాపాడుతూ సంఘవిద్రోహ శక్తుల చేతుల్లో బలైన అమర పోలీసులు వీరులను 6లో...

బీఆర్ఎస్ హామీలన్నీ మోసపూరితమే

సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి



మాట్లాడుతున్న మిల్కూరి వాసుదేవరెడ్డి

నవతెలంగాణ - శంకరపట్నం : బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలన్నీ మోసపూరితమైనవని, తెలంగాణ ప్రజల్ని మరోసారి మోసం చేస్తుందని సీపీఐ(ఎం) కరీంనగర్ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి విమర్శించారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మరోసారి ప్రజల్ని మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇక మోసపోరని బీఆర్ఎస్ పాలనకు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. 2014 నుండి కేసీఆర్ సీఎంగా ఉండి చేయలేని పనులన్నీ ఇప్పుడు చేస్తామంటే ప్రజలు నమ్మరని అన్నారు. నిరుద్యోగ భృతి హామీ ఏమైపోయిందని ప్రశ్నించారు. నిజాయితీగా ప్రజలకు సేవ చేయడానికి కేసీఆర్ 6లో...

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

2

రాజన్న సిరిసిల్ల

శుక్రవారం | అక్టోబర్ 27, 2023 | www.navatelangana.com

పదిర పాఠశాలలో అల్పాహారం పథకం ప్రారంభం...



అల్పాహారం పథకం ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండలంలోని పదిర యూపిఎస్ పాఠశాలలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పాఠశాలలో విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన ఉదయపు అల్పాహారం పథకాన్ని పాఠశాల చైర్మన్ బోడ సుధాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య రవి గురువారం ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొంది.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం



ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలానికి బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ కేటాయించిన ప్రచార రథాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, ఎంపీపీ పిల్లి రేణుక కిషన్, జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావులు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. మండల అధ్యక్షులు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు అందె సుభాష్, ఎఎంసి మాజీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు బండారి బాల్‌రెడ్డి, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న తుర్కకాశి కుటుంబాలు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల మైనార్టీ అధ్యక్షుడు రఫీక్ ఆధ్వర్యంలో 60మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కెకె మహేందర్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తుర్క కాశీలకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు రఫీక్, బిసి మండల అధ్యక్షుడు రవి, చెన్ని బాబు, సలీం, కాశీంలు పాల్గొన్నారు.

బాధిత కుంటుంబాలకు ఆర్థిక సాయం



చెక్కులు అందిస్తున్న నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్‌కార్యకర్త మీసం లక్ష్మణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కాగా మృతుడి కూతురు కు రూ.2లక్షలు, అంబేద్కర్‌నగర్‌లో గోడ కూలి మృతి చెందిన దేవవ్వ భర్త నర్సయ్యకు పార్టీ నుంచి వచ్చిన రూ.2లక్షల ప్రమాద భీమా చెక్కులను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఏఎంసీ మాజీ చైర్మన్ అందె సుభాష్ ఆధ్వర్యంలో గురువారం ఎల్లారెడ్డిపేట ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, మండల అధ్యక్షుడు, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సీనియర్ నాయకులు అందె సుభాష్, ఎంపిటిసి సభ్యులు పందిళ్ళ నాగరాణి పర్శరాములుగౌడ్, ఎలగందుల అనసూయ నర్సింలు, పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డిలు అందించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, ఎఎంసి డైరెక్టర్ మేండె శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ బాలరాజు నర్సాగౌడ్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ అల్పాహార పథకం ప్రారంభం



పాఠశాలలో అల్పాహార పథకాన్ని ప్రారంభించిన ఎంఈఓ

నవతెలంగాణ - కొనరావుపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం అల్పాహార పథకంను రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం నిజామాబాద్ ప్రాథమిక పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి దూస రఘుపతి, మండల నోడల్ ఆఫీసర్ మురళి నాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కోనరావుపేట రాజేశం, నిజామాబాద్ ప్రధానోపాధ్యాయులు షాబుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ మామిడిపల్లి శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం

(మొదటి పేజీ తరువాయి)

వ్యాప్తంగా పలు చోట్ల వరి కోతలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ అధికారులు ముందస్తుగానే కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సిద్ధంకావడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

1291 కొనుగోలు సెంటర్లకు కసరత్తు...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1291 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. జిల్లాల వారీగా పరిశీలిస్తే కరీంనగర్ జిల్లాలో ఈ సారి 4లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా నిర్ణయించగా జిల్లా వ్యాప్తంగా 335 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందులో ఐకేపీ సెంటర్లు 50, డీసీఎంఎస్ 51, పీఎస్‌సీఎస్ కేంద్రాలు 233 ఉన్నాయి. రాజన్నసిరిసిల్ల జిల్లాలో ఈ సీజన్‌లో 3.50లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకోగా 258 కొనుగోలు సెంటర్లు ప్రారంభించబోతున్నారు. ఇందులో ఐకేపీ 45, పీఏసీఎస్ 200, డీసీఎంఎస్ 9, మెప్మా 4 కేంద్రాలు ఉన్నాయి. ఇక జగిత్యాల జిల్లాలోనే అత్యధికంగా 398 కేంద్రాల ఏర్పాటుకు ప్లాన్ చేస్తున్నారు. మిగతా జిల్లాలతో పోల్చితే ఇక్కడి అత్యధికంగా 5.5లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేయగా ఆమేరకు సేకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ జిల్లాలో ఐకేపీ నుంచి 126, పీఏసీఎస్ నుంచి 271, మెప్మా ఆధ్వర్యంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో 4.92మెట్రిక్‌టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేయగా 4.31లక్షల మెట్రిక్‌టన్నుల పంట సేకరణ లక్ష్యంగా నిర్ణయించారు. ఈ పంట సేకరణకు జిల్లా వ్యాప్తంగా ఇందులో ఐకేపీ 64, పీఏసీఎస్ 222, డీసీఎంఎమ్ 14 కేంద్రాలు కలుపుకుని 300 సెంటర్ల ప్రారంభానికి సిద్ధమవుతున్నారు.

సరిహద్దుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు చేయాలి

- ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నుంచి జిల్లాలో రూ.40,54,585 నగదు స్వాధీనం
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఫాజుల్ నగర్ చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్

నవతెలంగాణ - వేములవాడ రూరల్ : సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ వేములవాడ రూరల్ మండల్ పరిధిలోని ఫాజుల్ నగర్ వద్ద చెక్ పోస్ట్ తనిఖీ చేసి వాహన తనిఖీలు చేశారు. వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించందంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు జిల్లాలో రూ.40,54,585 స్వాధీనం చేసుకోని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ నాగేంద్రచారి, చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తాం



ప్రచారంలో మాట్లాడుతున్న చల్మెడ

నవతెలంగాణ - కోనరావుపేట : ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తామని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతానని వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి చెల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని బావుసాయిపేట, మామిడిపల్లి, వట్టిమల్ల గొల్లపల్లి, వట్టిమల్ల, మరిమడ్ల, కొండాపూర్ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన కోనరావుపేట మండలానికి ఎత్తిపోతల పథకంతో సాగునీరు అందిస్తున్న ఘనత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. బీఆర్ఎస్‌కు పట్టం కడితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, బతుకులు బాగుంటాయని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాల కొండ అరుణ రాఘవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండ నరసయ్య యాదవ్, సెస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ తిరుపతి, ఎంపీపీ చంద్రయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

1న సిరిసిల్లలో బీఎస్పీ సింహ గర్జన సభ



సిరిసిల్లలో మాట్లాడుతున్న బీఎస్పీ నేతలు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : నవంబర్ 1న సిరిసిల్లలో నిర్వహించే బీఎస్పీ సింహ గర్జన సభ విజయవంతం చేయాలని నియోజకవర్గం అభ్యర్థి పిట్టల భూమేష్ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1న సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న సింహ గర్జన సభకు బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి బీసీ అభ్యర్థిగా తన గెలుపు సహకరించాలని, సింహ గర్జన సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావాలని కోరారు. సమావేశంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు వరదవెల్లి స్వామిగౌడ్, అంకని భాను, ఎనగందుల వెంకన్న, లింగంపల్లి మధుకర్, సిరిసిల్ల కిషన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఆది శ్రీనివాస్

నవతెలంగాణ - వేములవాడ : వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని వేములవాడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. అనంతరం వివిధ పార్టీల నుండి 50మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికికండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల అధ్యక్షులు పెల్లి కనకయ్య నాయకులు ఎర్రం రాజు ఎంపిటిసి బాస రాజశేఖర్, ప్రభాకర్ రెడ్డి, కత్తి కనకయ్య పరుశురాం ఉన్నారు.

ఎన్నికల బిజీలో రైతులను మరిచిపోతారా?

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి డిమాండ్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి..

నవతెలంగాణ - వేములవాడ : ఎన్నికల బిజీలో ఉండిపోయి జిల్లా స్థాయి అధికారులు రైతులు పండించిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేయడం మరిచిపోతారా..? అని సీపీఐ(ఎం) నాయకులు ప్రశ్నించారు. రైతులు వరి ధాన్యాన్ని కోసి ఆయా గ్రామాలలో కేంద్రాలలోని తీసుకువచ్చి ఆరబోస్తున్నా ఇంకా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించలేదన్నారు. వేములవాడ డివిజన్ కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎగమగంటి ఎల్లారెడ్డి మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా కేంద్రాలలో ఐకేపీ ధాన్యం కొలుగోలు కేంద్రాలను సొసైటీ కేంద్రాలను వెంటనే అధికారులు ప్రారంభించాలన్నారు. సకాలంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం వల్ల రైతులు చేసేదేమీ లేక దళారులకు తక్కువ ధరలు వడ్లను అమ్ముకొని నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మాల్లారపు ప్రశాంత్, అశోక్, వేణు పాల్గొన్నారు.

మద్యం నియమ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

ఎక్సైజ్ సీఐ గురవయ్య



సీఐ గురవయ్య

నవతెలంగాణ-మంథని:
తెలంగాణ రాష్ట్ర సాధారణ అసెంబ్లీ ఎన్నికల ను దృష్టిలో పెట్టుకుని మంథని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాలుగు మండలాల్లో గుడుంబా, మద్యం నియమ నిబంధనలలో భాగంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ మంథని డివిజన్ పరిధిలోని ముత్తారం,మంథని, రామగిరి,కమాన్‌పూర్ మండలాలలో ఎవరైనా అనధికారికంగా బెల్లం, గుడుంబా,గంజాయి, రవాణా చేసినా బెల్ట్ షాపులు నడిపిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పించండి సారూ...

న్యాయం చేయాలని సింగరేణి నిర్వాసితుని ఆవేదన....



మాట్లాడుతున్న రియాజ్

నవతెలంగాణ-మంథని:
అక్కేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్,మంథని ఆర్డీవో, అధికారులు కుమ్మక్కై తనకు అన్యాయం చేశారని అక్కేపల్లి గ్రామ పంచాయతీలోని సిద్దపల్లికి చెందిన ఎండీ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దపల్లిలో 2010 నుంచి నివాసం ఉంటున్న నాకు ముందుగా సింగరేణి అధికారులు చెల్లించే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ మొదటి విడత స్ట్రక్చర్ పేమెంట్ 11 లక్షల 72 వేల రూపాయలు చెల్లించిన అధికారులు తదుపరి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ చెల్లించడం లేదని అవేదన వ్యక్తం చేశారు.సర్పంచ్ రెవెన్యూ అధికారులు కుమ్మక్కై తనకు రావలసిన ప్యాకేజ్ మరొకరికి కేటాయించారని ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం


నవతెలంగాణ-మంథని
బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి,జడ్పీచైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు లక్కేపుర్ గ్రామపంచాయితీలో ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టో ప్రతులను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు.బీఆర్ఎస్ మ్యానిఫెస్టో, పుట్ట మదన్న మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు.మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా పుట్టమధును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల పార్టీ ఉపాధ్యాక్షుడు గట్టయ్య, సర్పంచ్ మిట్ట సత్తన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు అవగాహన

నవతెలంగాణ జూలపల్లి :
మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు ఎన్నికలలో చేపట్టే నియ మాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ బషీరుద్దీన్ మాట్లాడుతూ, ఈ శాసనసభ ఎన్నికల్లో ఈసారి వయో వృద్ధులకు 40 శాతం నుంచి అంగవైకల్యం కలిగిన దివ్యాంగులతో పాటు అత్యవసర సేవల సిబ్బందికి ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషనర్ కల్పించింది. బూతు లెవల్ అధికారులు ఇండ్లకు వెళ్లి పోస్టల్ బ్యాలెట్ వేయడానికి ఇష్టపడే వారికి ఫారం 12డిని ఇవ్వాలని తెలిపారు.వారికి కేటాయించిన రెండు తేదీలలో వారి ఇండ్లకు వెళ్లి ఓటు వేసేలా చూడాలని అన్నారు.

పాముకాటుతో రైతు మృతి

నవతెలంగాణ-జూలపల్లి



మృతుడు చొప్పరి నరసింహం

జూలపల్లి మండలం అబ్బాపూర్ (నిమ్మ పల్లి) గ్రామానికి చెందిన చొప్పరి నరసింగం బుధవారం రోజున తన ఇంటి వద్ద ఎరువుల బస్తాలు తీస్తుం డగా ప్రమాదవశాత్తు కుడి కాలికి విషపు పాము కాటు వేయగా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అందిస్తుండగా మృతి చెందాడని డాక్టర్లు తెలిపారు. మృతుడి భార్య చొప్పరి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు.

మంథని పట్టణంలో స్వీప్ మహిళా ర్యాలీ



స్వీప్ ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు

నవతెలంగాణ-మంథని:
మంథని పట్టణంలో గురువారం మంథని నియోజ కవర్గ రిటర్నింగ్ ఆఫీసర్, రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమ నాయక్,స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్ ఆధ్వర్యంలో స్వీప్ మహిళా ర్యాలీని నిర్వహిం చారు. ఈ ర్యాలీ మంథని పెట్రోల్ బంక్ చౌరస్తా నుంచి మంథని బస్ డిపో మీదుగా ప్రభుత్వ బాలుర కళాశాల వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, అధికారులచే నిర్భ యంగా, నిష్పక్షపాతంగా నవంబర్ 30న జరిగే ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ కుటుంబంలో, సమాజంలో మహిళల ప్రాముఖ్యత గూర్చి వివరించారు.మంథని ఆర్డీవో హనుమా నాయక్ మాట్లాడుతూ మంథని నియోజక వర్గంలో రెండు లక్షల ముప్పైవేల ఓటర్లు ఈనెల నవంబర్ 30న ఓటుహక్కు వినియో గించుకోనుటకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో మీడియా నోడల్ అధికారి తూము రవీందర్,మంథని తహసీల్దార్ రాజయ్య,ఎన్నికల నాయబ్ తహసీల్దార్ ఠాగూర్ సంతోష్ సింగ్, మెప్మా,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విజయ రమణారావు

నవ తెలంగాణ -సుల్తానాబాద్ రూరల్
సుల్తానాబాద్ మండలం,గొల్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ అభ్యర్థి చింతకుంట విజయ రమణా రావు గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విజయ రమణారావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ జడ్పీటీసీ స్వరూపరాణి ప్రకాష్‌రావు, అంతటి అన్నయ్య గౌడ్, దానాయక్ దామోదర్ రావు, చిలుక సతీష్, ఉట్ల వరప్రసాద్, సాయిరి మహేందర్‌లు పాల్గొన్నారు.

బీఎస్పీలోకి చేరికలు



బీఎస్పీ పార్టీలో చేరిన నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష సమక్షంలో పట్టణంలోని స్వగృహం నందు వెన్నంపల్లి గ్రామం నుంచి చొప్పరి శ్రీనివాస్ మాజీ ఉపసర్పంచ్ ముదిరాజ్ సంఘం నాయకులు, బీసగోని శ్రీనివాస్ గౌడ్ (గౌడ సంఘ నాయకులు), వేల్తురు సదానందం,పెగడపల్లి నుంచి గోపగోని శ్రీనివాస్‌గౌడ్, చలిగంటి యాదగిరి, అంకంపల్లి గ్రామం నుంచి సరళ రాజు, కదంబపూర్ గ్రామం నుంచి పలు పార్టీల యువకులకు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ రోజురోజుకు బీఎస్పీలో చేరికలు చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు చెమటలు పడుతున్నాయని, నియోజక వర్గంలో బీఎస్పీ గెలుపు ఖాయం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు గొట్టి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కాంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

అనాథ అమ్మాయిలకు చేయూత



ఆర్థిక సహాయం అందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయిన అక్షయ, శ్రీవిద్యలకు కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రెడ్డి వారి ఫ్రెండ్స్ శేఖర్, సమ్మిరెడ్డి, సురేందర్, వెంకట్,రజనిల ద్వారా సేకరించిన 15000 రూపాయలను అందజేశారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-మంథని
మంథని బీజేపీ టికెట్ సునీల్‌రెడ్డికేనని, అసత్య ప్రచారాలు ప్రజలు,కార్యకర్తలు నమ్మకుండా బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్య ప్రకాష్ తెలిపారు.మంథని పట్టణంలోని బీజేపీ పార్టీ ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన గత మూడు సంవత్సరల క్రితం మన పార్టీ అధ్యక్షుడు,నాయకులు, కోరగా దాదాపు 30 వేల మందితో సునీల్ రెడ్డి బీజేపీ పార్టీలో చేరడం జరిగిందన్నారు.గ్రామ స్థాయిలో, బూత్ స్థాయిలో ఆయన పాటు పడుతూ, భూపాలపల్లి జిల్లాలోని 5 మండలలో గ్రామ గ్రామన పాద యాత్రతో పార్టీ అభివృద్ధి కొరకు కష్టపడ్డారని తెలిపారు. బీజేపీ నాయకులు కార్యకర్తలు, మనస్థాపానికి గురి కాకుండా ఉండాలని,రాష్ట్ర నాయకత్వం మంథని టికెట్ సునీల్‌రెడ్డికే ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు.కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్ రావు,జిల్లా అధికార ప్రతినిధి పోతారవేణి క్రాంతికుమార్‌లు పాల్గొన్నారు.

పట్టణంలో పోలీస్ కళా బృందం ప్రదర్శన



ప్రదర్శన ఇస్తున్న పోలీస్ కళా బృందం

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్
పోలీస్ అమరవీరుల వారోత్స వాలలో భాగంగా రామ గుండం పోలీస్ కమి షనర్ రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు రామ గుండం పోలీస్ కమిష నరేట్ పోలీస్ కళాబృందం సభ్యులు గురువారం పట్టణంలోని జెండా చౌరస్తాలో పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పాటలు పాడారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని, మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలు, భద్రత యాప్‌లు సైబర్ క్రైమ్,డయల్ 1930, డయల్ 100 గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్‌లోకి పలువురి చేరికలు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పుట్ట మధు

నవతెలంగాణ-మంథని
బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ద పల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ సమక్షంలో నియోజకవర్గంలోని వివి ధ మండలాలు చెందిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి,జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ సమక్షంలో పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రభుత్వం,సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుతో పాటు నియోజకవర్గంలో జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చేస్తున్న సేవలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు ప్రకటించారు.

ఫారెస్ట్ చెక్‌పోస్ట్‌ను పరిశీలించిన కలెక్టర్



చెక్ పోస్టు తనిఖీ చేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-మంథని
ఎన్నికల పర్య వేక్షణలో భాగంగా, మం థని మండలం ఎక్లాస్‌పూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద స్టా టిక్ సర్వేలన్స్ టీమ్‌ను ఏర్పా టు చేశారు. ఈ చెక్ పోస్ట్ ను జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గురువారం చెక్‌పోస్ట్ పరిసర ప్రాంతాలను క్షుణంగా పరిశీలించి తనిఖీ నిర్వ హించారు.ఈ పర్యవేక్షణలో రిటర్నింగ్ అధికారి హను మాన్ నాయక్,మంథని, తహసీల్దారు రాజయ్య, ఏవో రవీందర్‌లు పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం



సమీక్ష సమావేశంలో పాల్గొన్న వైద్యాధికారులు, వైద్యులు

నవతెలంగాణ-మంథని
వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో మంథని డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంథని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశానికి వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాత శిశు సంరక్షణ,టీబీ సీజనల్ వ్యాధులపై సమీక్ష నిర్వహించి పలు విషయాలను వెల్లడించారు. ఈ సమావేశం అనంతరం గద్దలపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ శంకర దేవి పైచదువుల నిమిత్తం కాకతీయ మెడికల్ కళాశాలకు వెళ్లుచున్నందున జిల్లా అధికారులు,ఆరోగ్య సిబ్బంది ఘనంగా సన్మానించారు.

నవతెలంగాణ 4
కరీంనగర్
శుక్రవారం 27.10.2023

మోతే కాలువలతో 30వేల ఎకరాలకు సాగునీరు

చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

నవతెలంగాణ - రామడుగు

మోతె రిజర్వాయర్‌కు బదులు రూ.255 కోట్లతో కాలువల నిర్మాణంతో 30వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అంది ఇబ్బందులు తొలిగాయని బీఆర్ఎస్ పార్టీ చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని మోతె గోలిరామయ్యపల్లి, కొరటపెల్లి, షానగర్, పందికుంటపల్లి, కుర్మపల్లి, కిష్టాపూర్ గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధిక నష్ట పరిహారం చొప్పదండి నియోజకవర్గంలోనే ఇచ్చినట్టు చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులను ప్రజలు నమ్మవద్దని.. మోసపోతె గోసపడుతామని తెలిపారు. స్థానికుడినైన తనను ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కలిగేటి కవితాలక్ష్మణ్, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, కొక్కెరకుంట సింగిల్విండో చైర్మెన్ వొంటెల మురళీకృష్ణారెడ్డి, పార్టీ అధ్యక్షుడు గంట్ల జితెందర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.


వృద్ధులను ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే

జమ్మికుంటలో ఫ్లాగ్ మార్చ్..



నవతెలంగాణ - జమ్మికుంట

రాబోయే ఎన్నికల్లో ప్రజలకు ఓటుపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించేందుకే పోలీసులు, బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్టు లా అండ్ ఆర్డర్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఆర్‌డీఓ రాజారెడ్డి అన్నారు. వారు గురువారం జమ్మికుంట పట్టణంలో ఫ్లాగ్ మార్చ్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన వీధుల గుండా పోలీస్ అధికారులు, బీఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు మూడు కంపెనీల బీఎస్ఎఫ్ బలగాలు నియోజకవర్గానికి చేరుకున్నాయని తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి పగడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బీఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రాంగంతో మమేకమై విధులు నిర్వహిస్తాయని అన్నారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమై గాంధీ చౌరస్తా, బస్టాండ్, కరెంట్ ఆఫీస్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా ప్రధాన వీధుల గుండా కొనసాగింది. కార్యక్రమంలో తహసీల్దార్ రజనిరెడ్డి, ఏసీపీ జీవన్‌రెడ్డి, సీఐలు బర్పటి రమేష్, బొల్లం రమేష్, కిషోర్, సంతోష్ కుమార్, ఎస్ఐలు శ్రీధర్, రాజ్‌కుమార్, డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు

మానకొండూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ

నవతెలంగాణ - తిమ్మాపూర్


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు నియోజకవర్గం అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ గ్రామంలో భారత జాగృతి నియోజకవర్గ కన్వీనర్ పోలు రాము, పోలు రమేష్‌తో పాటు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చి పదేళ్లుగా ప్రజలను మోసం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్.గౌడ్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్, పోలంపల్లి ఎంపిటిసి బండారి రమేష్, మండల్ కోఆర్డినేటర్ అబ్దుల్ సమద్, గంకిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

బిజిగిరి షరీఫ్ దర్గాలో టీడీపీ నాయకుల ప్రార్థన

నవతెలంగాణ - జమ్మికుంట : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విషయంలో న్యాయం గెలవాలని టీడీపీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి అయితే హరీష్ అన్నారు. గురువారం మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో నాయకులు ప్రార్థనలు చేశారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు బసాలత్ ఖాన్, నాయకులు వర్దినేని లింగారావు, ప్రతాప రాజు, రామగిరి అంకుష్, శివ, కోటేశ్వరరావు, పల్లె మల్లారెడ్డి, ఆడెపు రవీందర్, షడమాకి బిక్షపతి, జూపాక మల్లారెడ్డి, ఎంఏ.అలీమ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ - జమ్మికుంట : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి రమేష్ నియమితులాయ్యారు. రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ నాగరిగారి ప్రీతం నియామక పత్రం అందజేశారు. జమ్మికుంట పట్టణంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోలుగురి సదయ్య, మండల అధ్యక్షుడు ఎరబెల్లి రాజేశ్వర్‌రావు, పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నాయకులు అశోక్, బండి శంకర్, కవ్వంపల్లి శ్రీనివాస్, మోలుగురి రంజిత్ పాల్గొన్నారు.

బతికుండగానే రికార్డులలో చంపేశారు..

మాదాపూర్ రైతు నూనె మల్లారెడ్డి ఆదేవన

నవతెలంగాణ - గన్నేరువరం



తాను నిక్షేపంగా బతికుండగానే అధికారుల నిర్లక్ష్యంతో చనిపోయిన వారి జాబితాలో చేరానని మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన రైతు నూనె మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ఆయన గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట తన రేషన్ కార్డు రద్దు చేసిన అధికారులు, ఆ తర్వాత బ్యాంకులో సైతం చనిపోయిన వారి జాబితాలో తనను చేర్చారని అన్నారు. బ్యాంకు జాబితాలో చనిపోయినట్లు నమోదు చేయడంతో తనకు రుణమాఫీ వర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది వ్యక్తులు కక్షతో అధికారులతో కుమ్మక్కై తనను చనిపోయిన జాబితాలో చేర్పించి ఆనందం పొందుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో జరిగిన తప్పిదాన్ని ఇప్పటికైనా తిరిగి వారే సరి చేయాలని డిమాండ్ చేశారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనంపై ఫిర్యాదు

నవతెలంగాణ - తిమ్మాపూర్ : తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బీఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని సీఐ ఇంద్రసేనారెడ్డి, నాయబ్ తహసీల్దార్ లక్ష్మణ్‌కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, నాయకులు ఎస్ఎల్.గౌడ్, బుడిగే కొండయ్య, పోలంపల్లి ఎంపీటీసీ బండారి రమేష్, మాచర్ల అంజయ్యగౌడ్, శ్రీనివాస్ నాయి, గూడ కమలాకర్ పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

నవతెలంగాణ - తిమ్మాపూర్

మండలంలోని మల్లాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మనపల్లి శ్రీనివాసరావు గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి సతీష్, ఉపసర్పంచ్ బుడిగె పరుశురాములుగౌడ్, గ్రామ అధ్యక్షుడు మురహరిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను అడ్డుకోవడం దారుణం'



నవతెలంగాణ - హుజురాబాద్

ప్రజలకు తమ పార్టీపై నమ్మకం కల్పించలేని కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఆపడానికి కుట్రలు పన్నడం దారుణమని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆయనవెంట బీఆర్ఎస్ నాయకులు వర్ధినేని రవీందర్‌రావు, ఇరుమళ్ళ సురేందర్‌రెడ్డి, చింత శ్రీనివాస్, అశోక్, సంగెం ఐలయ్య, కొలిపాక సమ్మయ్య కుమార్ పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - తిమ్మాపూర్

దళిత బంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలను నిలిపివేయాలంటూ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని మాట్లాడిన తీరును నిరసిస్తూ తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ రాజీవ్ రహదారిపై బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రావుల రమేష్, రైతు సమితి అధ్యక్షుడు సాయిల్ల కొమరయ్య, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాషం అశోక్‌రెడ్డి, దుంద్ర రాజయ్య, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - వీణవంక

ప్రభుత్వ పథకాలను నిలుపదల చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిందని నిరసిస్తూ వీణవంక బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, మాడ సాధవరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, సర్పంచ్ నీల కుమారస్వామి, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, అడిగొప్పుల సత్యనారాయణ, ఓరెం భానుచందర్, తాళ్లపల్లి మహేష్, గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షుడు ఐలయ్య, కౌన్సిలర్లు మారేపల్లి సుశీల, కేసిరెడ్డి లావణ్య, ముత్యం రాజు, కుమారస్వామి, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పాల్గొన్నారు

నవతెలంగాణ - జమ్మికుంట

రైతులకు పెట్టుబడి గోస తీర్చే రైతుబంధు పథకంపై కాంగ్రెస్ పార్టీ విషం కక్కిందని.. రాబోయే ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ అన్నారు. జమ్మికుంట మండలం వావిలాల గ్రామంలో రైతులు, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉత్తంకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సర్పంచ్ శ్రీలత, ఎంపీటీసీ మర్రి మల్లేశం, మండల కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ, బొడ్డుపల్లి సంపత్, సదానందం పాల్గొన్నారు.


వీణవంక : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - గన్నేరువరం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంప వెంకన్న ఆధ్వర్యంలో గురువారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రంలో దహనం చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జువ్వాడి మన్మోహన్‌రావు, వైస్ ఎంపీపీ న్యాత స్వప్నసుధాకర్, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర వెంకటేశ్వర్, నాయకులు గొల్లపల్లి రవి, జాలి లింగారెడ్డి, కొట్టే భూమయ్య, మీసాల ప్రభాకర్ పాల్గొన్నారు.

రాయపట్నం చెక్ పోస్టను తనిఖీ చేసిన ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్

నవ తెలంగాణ- జగిత్యాల టౌన్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు విస్తతంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన రాయపట్నం డిస్ట్రిక్ట్ బార్డర్ చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేస్తామని, నగదు, మద్యంపై ఉచిత పంపిణీలపై ప్రత్యేక నిఘా ఉంటుందని ఎన్నికల నియమావళి అమల్లోకి ఉన్నందున,ఎవరూ ఓటర్లను ప్రలోభపెట్టే ఏలాంటి చర్యలకు దిగవద్దని, పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై



వావానాన్ని తనిఖీ చేస్తున్న ఎస్పీ

కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో డబ్బులను తీసుకెళ్తే సీజ్ చేస్తామన్నారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారుసరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాల ని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధా రాలు, ధ్రువపత్రాలను వెంట ఉంచు కోవడం ఉత్తమ మని అన్నారు. చెక్‌పోస్ట్ సిబ్బంది వాహనాల తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని, అప్రమత్తంగా వ్యవహ రించాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయా లని అధికారులకు, సిబ్బందికి ఎస్పీ సూచించారు.

నిబంధనలు పాటిస్తూ మొక్కజొన్నలు తీసుకురావాలి

జగిత్యాల డీసీవో మాదాసు సత్యనారాయణ

నవతెలంగాణ ఇబ్రహీంపట్నం:

రైతులు నాణ్యత నిబంధనలు పాటిస్తూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రానికి మక్కలు తీసుకురావాలని జగిత్యాల డీసీవో మాదాస్ సత్యనారాయణ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్ ఫెడ్ ద్వారా



మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, రామకష్ణ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యదర్శి నీరటి సురేందర్, సింగిల్ విండో సీఈవో సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ తీసుకెళ్తున్న మహిళలు

నవతెలంగాణ ఇబ్రహీంపట్నం:

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ వేడుకలు మహిళలు ఘనంగా నిర్వహించారు. గత కొద్ది రోజులుగా బతుకమ్మను ఆడిన మహిళలు భక్తిశ్రద్ధలతో గురువారం బతుకమ్మను నిమజ్జనం చేశారు.

నవ తెలంగాణ-కథలాపూర్



బతుకమ్మ అడుతున్న మహిళలు

మండల కేంద్రంలో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి.కథలాపూర్ మండలం లోని భూషణరావుపేట, కథలాపూర్,సిరికొండ తక్కళ్లపల్లి వివిధ గ్రామాలలో ఘనంగా వేడుకలు జరిగాయి. ఈ బతుకమ్మ వేడుకల్లో ఎంపీపీ రేవతి, ప్రతిమ ఫౌండేషన్ నుంచి చెన్నమనేని దీప, వికాస్, సర్పంచులు సింధూ జ, కూన సులోచన,అంబటి లత,సరోజన, హేమలత లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-ఎండపల్లి

మండలంలోని కొత్త పేట గ్రామం నుంచి తెలంగాణ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గురువారం కాంగ్రెస్ పార్టీ నుంచి 80 మంది మహిళలు, రైతులు యువ కులు 30 మంది బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామడుగు రాజేశ్,మాజీ ఎంపీటీసీ కోడి గంగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మామిడి పెల్లి రామయ్య, మహిళా కోఆర్డినేటర్ బూరగడ్డ మౌనిక, మహేందర్ రెడ్డి, పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కొప్పుల

అభివృద్ధి నిరోధకులు కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

నవ తెలంగాణ-జగిత్యాల

అభివృద్ధి నిరోధకులు కాంగ్రెస్ నాయకులు అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 3గంటల కరెంట్ చాలన్నాడు. ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధును ఆపమని ఎలక్షన్ కమిషన్‌కి ఫిర్యాదు చేసిండు. కాంగ్రెస్ వాళ్లు ఉచిత కరెంట్ పేటెంట్లు అంటారు. కర్ణాటకలో ఐదు గంటలు కూడా కరెంటు ఇవ్వలేక చేతులెత్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాల పాలనలో పంట పెట్టుబడి కోసం రైతులు వడ్డీ వ్యాపారుల వద్దకు క్యూలు కట్టారని, నేడు ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధుతో సగర్వంగా పంటలు సాగు చేస్తున్నరన్నారు. దేశానికి భూగర్భ జలాలు అవసరం అని గుర్తించిన సీఎం కేసీఆర్ మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ హయాంలో చెరువులో తట్టెడు మట్టి తీసిన



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజయ్

పాపాన పోలేదనీ ఎద్దేవా చేశారు. తెలంగాణ తరహాలో రైతు భీమా దేశంలో ఏ రాష్ట్రంలో లేదు అని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ ఎఎంసీ చైర్మన్ దామోదర్ రావు, కౌన్సిలర్స్ తోట మల్లికార్జున్, ముస్కు నారాయణ రెడ్డి, కూతురు రాజేష్, సర్పంచ్ చెరుకు జాన్, సీనియర్ నాయకులు ముస్కు ఎల్లా రెడ్డి, దావ సురేష్, ఆనంద రావు, శ్రీరామ్ బిక్షపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -ఎండపల్లి

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్ని నిలిపివేయాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 23న ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేయడాన్ని ఖండిస్తూ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల మేరకు ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నీచరాజకీయాలకు పాల్పడు తుంద ని ఇప్పటికే కొనసాగుతున్న పథకాలు అమలు కాకుండా కుట్రలు చేస్తుందని రైతుబంధు ఐదేండ్లుగా, దళితబంధు రెండేండ్లుగా లబ్దిదారులకు గొప్ప ఫలాలను అందిస్తున్నాయని, కానీ



రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఇవేవో కొత్త పథకాలు అన్నట్టుగా వీటిని అమలు చేయొద్దంటూ ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ పార్టీ లేఖ రాయడం నీచమైన చర్యగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎండపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ నేతలు, మహిళా నేతలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ -ఎండపల్లి

రక్తదానం సామాజిక బాధ్యత అని వెల్గటూర్ మండలం ఎస్సై కె, శ్వేత అన్నారు. పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జగిత్యాల ఎస్పీ ఆధ్వర్యంలో జగిత్యాలలోని విరూపక్షా గార్డెన్‌లో 9గంటలకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారని ఆసక్తిగల ప్రతి ఒక్క యువతి యువ కులు సమాజ సేవలో పాలుపంచుకొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. దీనివల్ల ప్రమాద సమయంలో ఆపదలో ఉన్న రోగులకు రక్తం అందు తుందని తెలిపారు. ప్రతి 2సెకన్లకు ఎవరి కో ఒకరికి రక్తం అవసరం ఉంటుందనే విషయాన్ని గ్రహించి యువత రక్తదానం చేసి సమయానికి రక్తం అందక ఎంతోమంది తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని అలాంటి బాధితులను కాపాడినవారు అవుతారన్నారు.



ఎస్సై శ్వేత

ఆయిల్ ఫామ్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-జూలపల్లి

జూలపల్లి మండలంలోని వడ్కాపూర్ రైతువేదికలో అయిల్ ఫామ్ సాగు ప్రాముఖ్యత మెలుకువలు కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా సమావేశానికి హాజరైన పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి మాట్లాడుతూ ఆయిల్‌ఫామ్ ప్రాము ఖ్యతను పంట ప్రోత్సాహకాలు గురించి మాట్లాడారు. ఆయిల్ ఫామ్ పంటకు 57 మొక్కలు సబ్సిడీ రూపంలో 20 రూపాయలకే ఒక మొక్క చొప్పున అందిస్తుందని, వీటికి డ్రిప్ సదుపాయం 90శాతం ఓసీ,బీసీలకు,100శాతం సబ్సిడీ ఎస్సీ, ఎస్టీలకు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయిల్ ఫామ్ సీఈవో కెప పాల్, డీవో, ఆదిరెడ్డి ఏవో ప్రత్యూష, రాజయ్య ఆర్టికల్చర్ అధికారిని జ్యోతి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

బీద కుటుంబం నుంచి వచ్చిన బీసీ బిడ్డను..

- తుల ఉమ ప్యాకేజీకి అమ్ముడుపోదు
- బీజేపీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ

నవ తెలంగాణ ,కథలాపూర్

బీజేపీ ప్రభుత్వం బీసీ బిడ్డకే ప్రాధాన్యత ఇస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు తుల ఉమ అన్నారు. మండల కేంద్రంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుంచి పార్టీకి సేవలు అందించిన తుల ఉమకు టికెట్ తప్పకుండా ఇవ్వాలని అధిష్టానం కోరుకుంటుంది. ఒక బీసీ మహిళగా వేములవాడ నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదిస్తున్నారని అన్నారు. వేములవాడ నుంచి చెన్నమనేని కుటుంబం నాపై పగబట్టినట్టుందని తెలిపారు. టికెట్ కోసం ఆహోర్నిశలు కృషి చేస్తున్నానని ఎన్నో ఏళ్ల నుంచి ఈ నియోజకవర్గానికి సేవలందిస్తూ వచ్చానని,



మాట్లాడుతున్న తుల ఉమ

గెలిచే వారికే టికెట్ ఇస్తే పార్టీ ముందుకెళ్తుందని అన్నారు. మునుగోడు హుజురాబాద్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాను.వాటి గెలుపు రేసులో ముందు ఉన్నాను అని తెలిపారు. తుల ఉమ ప్యాకేజీలు తీసుకొని పక్కకు వెళ్తాది అనేవారికి చెప్పులతో, చీపుర్లతో దండా వేస్తానని హెచ్చరించారు. ఖబర్దార్, మాట్లాడేటప్పుడు నోరు జాగ్రత్త ఆదుపులో పెట్టుకోని మాట్లాడాలన్నారు. నాకు టికెట్ వస్తుందని నాకు నమ్మకం ఉందని అన్నారు. నా కుటుంబం నుంచి రాలేదు కింది స్థాయి నుంచి ఇప్పటివరకు రాజకీయంలో ఉన్నాను, వేములవాడ నియోజకవర్గంలో ఒక క్యాడర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, సర్పంచ్ కంటే నీరజ, బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షుడు కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

c
m
y
k

బీఆర్ఎస్ హామీలన్నీ మోసపూరితమే

(మొదటి పేజీ తరువాయి)

సుముఖంగా లేదని స్పష్టమవుతుందన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పి ఇంతవరకు దాని ఊసే లేదన్నారు. ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు కాబట్టే ఉచిత పథకాలు నమ్ముకొని ఎన్నికలకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. రేషన్ కార్డు ఉన్నవారికి ఉచితాలు ప్రకటించడం పక్కన పెట్టి కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన పరిస్థితి కనిపిస్తుందన్నారు. తెలంగాణ వస్తే కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్, డైలీ వైజ్ ఉద్యోగాలు ఉండవని.. అన్ని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయని దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందన్నారు. అనేక ఆశలతో, ఆకాంక్షలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు దోపిడీకి గురవుతున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి పనుల్లో అవినీతి జరిగిందన్నారు. బ్రిడ్జి ప్రారంభించిన రెండు నెలలకే రోడ్డు గుంతలు కావడం ఏమిటి అని ప్రశ్నించారు. కేబుల్ బ్రిడ్జి కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకొని, బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 224కోట్ల రూపాయల ప్రజల సొమ్ముతో నిర్మించిన కేబుల్ బ్రిడ్జి నాణ్యత లేకపోవడం విచారకరమన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల అవినీతి, నిర్లక్ష్యమే కారణం అన్నారు. గతంలో ఇచ్చిన హామీలు నేటికీ అమలు కాలేదని కేజీ టు పీజీ ఉచిత విద్య, ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్, నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత ముఖ్యమంత్రి, మూడెకరాల భూమి, రైతులకు ఎరువులు, పురుగుమందులు ఉచితంగా సరఫరా, 57 సంవత్సరాలకే పెన్షన్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇంటికో ఉద్యోగం ఇలా అనేక వాగ్దానాలు నెరవేర్చలేదన్నారు. రైతుబంధు ఇచ్చి సబ్సిడీలు పూర్తిగా తొలగించారని, ధరణి పోర్టల్ తీసుకొచ్చి రైతాంగానికి మరింత ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. పెట్టుబడి సహాయం సేద్యం చేస్తున్న రైతులకు ఇవ్వకుండా సేద్యం చేయని వారికి లక్షల రూపాయలు ఇస్తున్నారని, రియల్ ఎస్టేట్ భూములకు, పంటలు పండని నిరుపయోగంగా ఉన్న భూములకు రైతుబంధు ఇస్తున్నారని అన్నారు. కౌలుదారులను గుర్తించి రక్షిత కౌలుదారుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు రైతుబంధు వర్తింపజేయడంలో కేసీఆర్ సర్కార్ పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. జిల్లాలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వసతి గృహాలు అద్దె భవనాల్లోనే ఉన్నాయని పక్కా భవనాలు కట్టించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో కుటుంబాల సంఖ్య పెరిగిపోయిందని, అనేక పెళ్లిళ్లు జరిగాయని వారందరికీ రేషన్ కార్డులు లేకపోవడం మూలంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని నియంత్రించాల్సింది పోయి మరింత పెంచి పోషిస్తున్నారన్నారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో 50వేల ఎకరాల్లో పంట పూర్తిగా నష్టం జరిగితే స్వయంగా ముఖ్యమంత్రి క్షేత్రస్థాయిలో పర్యటించి ఎకరానికి రూ.10వేల నష్టపరిహారం అందజేస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. బతుకు తెలంగాణ కోసం సకలవర్గాలు, సబండ వర్గాలు ఏకమై ఐక్యంగా రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒకటేనని, రహస్య అవగాహనతో ముందుకొస్తున్నాయని ఈ రెండు పార్టీలను వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో హుజురాబాద్ జోన్ కార్యదర్శి వెలమారెడ్డి రాజిరెడ్డి, జోన్ కమిటీ సభ్యులు గుండేటి వాసుదేవ్, వడ్ల రాజు, నాయకులు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

24గంటల్లో.. రూ.10,17,000, లిక్కర్ 190.25లీటర్లు సీజ్

జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్



నవతెలంగాణ - జగిత్యాల టౌన్

సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లా పరిధిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. గడిచిన 24 గంటలలో జిల్లా పరిధిలో వాహనాల తనిఖీల్లో మొత్తం రూ.10,17,000, రూ.68,382 విలువైన 190.25 లీటర్ల లిక్కర్, రూ.1లక్ష44వేల విలువైన 72 బ్యాటరీ స్టవ్స్ పట్టుకొని జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్టు తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్టు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడినా, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మన్నెగూడెంలో చల్మెడ సుశీల ప్రచారం

నవతెలంగాణ - మేడిపల్లి

భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలో చల్మెడ లక్ష్మీనరసింహా రావుకు మద్దతుగా గడపగడపకు చల్మెడ లక్ష్మీనరసింహారావు సతీమణి సుశీల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు, ఎంపీపీ దొనకంటి ఉమాదేవి రాజారత్నాకర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రమ్య ఆదిరెడ్డి,మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నరేష్, మన్నెగూడెం ఎంపీటీసీ చెన్నమేని రవీందర్ రావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వంగ వెంకటేశం, మండల వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, మేడిపల్లి ఎంపీటీసీ మకిలి దాసు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశవేణి కష్ణ, మన్నెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, కిషన్ గౌడ్, నెల్లూట ప్రభాకర్, గోవిందారం శ్రీనివాస్ రావు, కళ్యాణ్, లక్ష్మీనర్సయ్య, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్ కుమార్ ప్రచారం నిర్వహించారు.

విలాయతాబాద్‌లో 'గడపగడపకూ కాంగ్రెస్'

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండలంలోని విలాయతాబాద్ గ్రామంలో వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ పిలుపు మేరకు మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారెంటీ హామీలను గడపగడపకు ప్రచారాన్ని కరపత్రాలతో నిర్వహించారు. 4 సార్లు ఓడినా మన మధ్య ఉండే ఆది శ్రీనుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ముస్కెం జెలేందర్, ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, యూత్ సభ్యులు సాయిని గంగారెడ్డి, గంగాధర్, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్, మార్గం నర్సారెడ్డి, నర్సయ్య, జిల్లా రమేష్, ముస్కెం స్వామిగౌడ్, కృష్ణ, శ్రీనాథ్, రాజేష్, లచ్చయ్య, నారాయణ, అన్వర్, నరేష్, నాగరాజు, గంగాధర్, శ్రీధర్, రాములు పాల్గొన్నారు.

నేడు కోరుట్ల బంద్

నవతెలంగాణ - కోరుట్ల :

పద్మశాల కులోన్నతి సంఘం శుక్రవారం కోరుట్ల పట్టణ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు సంఘం నాయకులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ పద్మశాలి కులోన్నతి జయభేరిలో అన్ని పార్టీలు పద్మశాలీలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తీర్మానం చేశామని, ఒక్క పార్టీ టికెట్ ఇవ్వక పోవడంతో కోరుట్ల నియోజక వర్గం బంద్‌కు పిలుపు నిచ్చినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి, సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల త్యాగాలు సమాజం మరవదు

(మొదటి పేజీ తరువాయి)



స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రెగ్యులర్ పోలీసింగ్ తో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకునేందుకు, రాష్ట్రంలో ఉన్నటువంటి ఎంతోమంది తలసేమియా, సికిల్ సెల్ అనీమియా, డెంగ్యూ వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అవసరం వారికి సహాయం కోసం అమరవీరుల స్మారకర్థం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో సుమారు 600మంది పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లాలోని బీఎస్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు. రక్తదానం చేసేందుకు పెద్ద సంఖ్యలో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు ఉదయ్ రెడ్డి, నాగేంద్రచరి, రవికుమార్, సీఐలు ఉపేందర్, సధన్ కుమార్, శశిధర్ రెడ్డి, కరుణాకర్, కృష్ణకుమార్, కిరణ్ కుమార్, అనిల్‌కుమార్, ఎస్ఐలు పోలీస్ బీఎస్ ఎఫ్ సిబ్బంది, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు గుడ్ల రవి, వరంగల్ అధ్యక్షులు శ్రీనివాస్, కరీంనగర్ అధ్యక్షులు కేశవరెడ్డి, మంచిర్యాల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు

నవతెలంగాణ - కథలాపూర్

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించేది బీఆర్ఎస్ ప్రభుత్వం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మెన్ లోకబాపురెడ్డి, జెడ్పీటీసీ నాగం భూమయ్య అన్నారు. కథలాపూర్ మండలంలోని ఊట్పల్లి, తక్కలపల్లి గ్రామాలలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ చెల్మెడ లక్ష్మీనరసింహా రావు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కథలాపూర్ మండల జెడ్పీటీసీ నాగం భూమయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండారపు సౌజన్య గంగాధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నాగేశ్వర్ రావు, వైస్ ఎంపీపీ గండ్ర కిరణ్‌రావు, గ్రామ సర్పంచ్ మొలిగె లక్ష్మీ శ్రీనివాస్, ఎంపీటీసీ జిల్లా లక్ష్మీరాజు, మాజీ సర్పంచ్ సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఏనుగు ఆది రెడ్డి, మైనార్టీ సెల్ మండలశాఖ అధ్యక్షులు ఎమ్‌డి ఇర్ఫాన్, ప్యాక్స్ డైరెక్టర్ తోట చౌదరి, పొన్నం నరేందర్, గుగ్గిళ్ల అశోక్, కోట రాజేష్, కోట లక్ష్మీ నర్సయ్య, క్యాతం రాజేష్, మిట్టపెల్లి మోహన్, మెడిపెల్లి మోహన్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కు దరకాస్తు

నవతెలంగాణ - కోరుట్ల :

కోరుట్ల పట్టణానికి చెందిన మానుక ప్రవీణ్ తెలుగు దేశం ఎమ్మెల్యే టికెట్ కోసం గురువారం దరకాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏండ్లుగా పార్టీకి సేవ చేస్తున్న తనకు పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పోటీ చేసి విజయం సాధిస్తానన్నారు. ఆయనతో కోరుట్ల పట్టణ టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ - జగిత్యాల టౌన్

జిల్లా కేంద్రంలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్లో ఎస్పీ ఆదేశాల మేరకు జగిత్యాల షీటీం, ఏహెచ్‌టీయూ టీమ్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టీం సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో మహిళల హక్కులు, రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. అదే విధంగా షీటీం పని విధానం సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఫర్ ఉమెన్, నేచర్ ఆఫ్ హరాస్మెంట్, హౌటు అప్రోచ్ షీటీం, ఉమెన్ ట్రాఫికింగ్, గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్, చైల్డ్ మ్యారేజ్, డయల్ 100ఇన్ ఎమర్జెన్సీ, సైబర్ క్రైమ్ అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, యువతులు, విద్యార్థినులు ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా షీటీం నెంబర్‌కు 8712670783 సంప్రదించాలన్నారు. సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సాప్, ఇన్ స్టాగ్రామ్‌ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో షీటీం ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మహిళా కానిస్టేబుల్స్ మంజుల, సౌజన్య, పూజిత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

నవతెలంగాణ - జగిత్యాల టౌన్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్టు ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని విజ్ఞప్తి చేశారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ- పెగడపల్లి

మండల పరిధిలోని శాలపల్లి గ్రామానికి చెందిన నాయకులు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన వెంటనే నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బైక్ పైనుండి పడి ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ - శంకరపట్నం

బైక్ పైనుండి పడి ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తగట్టులో నివాసం ఉండే బాదాసు మహేందర్ మొలంగూర్ గ్రానైట్‌లో బండ పనిచేసేవాడు. పని ముగించుకొని మరొకరితో బైక్‌పై వస్తుండగా వెనక కూర్చున్న మహేందర్ మొలంగూర్ స్పీడ్ బ్రేకర్ల దగ్గర కండ్లుతిరిగి కింద పడ్డాడు. తలకు తీవ్రంగా గాయాలు కాగా అక్కడే ఉన్న స్థానికులు చూసి 108కి ఫోన్ చేయడంతో సిబ్బంది ఈఎంటి సతీష్‌రెడ్డి, పైలట్ ఖాజా ఖలీలుల్లా ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి

● అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్

నవ తెలంగాణ- పెద్దపల్లి
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ ఖరీఫ్ 2023-24 ధాన్యం కొను గోళ్లపై అన్ని విభాగాల అధికారులు, రవాణా కాంట్రా క్టర్లు, రైస్ మిల్లుల సంఘ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవస రమైన మౌళిక సదుపాయాలు ఉండేటట్లుగా చూసుకో వాలని, నిర్దేశిత నాణ్యత ప్రమాణాలకు లోబడి కొనుగోళ్ళు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్

కార్మికుల మ్యానిఫెస్టోపై రౌండ్ టేబుల్ సమావేశం

నవ తెలంగాణ- పెద్దపల్లి
పెద్దపల్లి సీఐటీయూ ఆఫీసులో అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికుల మ్యానిఫెస్టో అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కార్మికుల మ్యానిఫెస్టోను అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో డీసీఎల్ అధికారిని నియమించాలని, వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్‌ని గోదావరిఖనిలో నిర్మించాలని, రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని బీ కేటగిరీలోకి తేవాలని, బిల్డింగు కార్మికులకు మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేసి త్రాగునీరు, మరుగుదొడ్లు, నీడ సౌకర్యం కల్పించాలని అన్నారు. కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలుగా నిర్ణయం చాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని తదితర అంశాలన్నింటినీ అన్ని రాజకీయ పార్టీలు వారి ఎన్నికల మ్యానిఫెస్టో లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి అశోక్‌లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎరవెల్లి ముత్యంరావు

బీథర్మల్ అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాలి

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
బీ థర్మల్ అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, చర్యలు తీసుకో వాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. బీ థర్మల్ పవర్ ప్లాంట్‌లో మంటలు చెలరేగి కాలిపోయిన ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ బీథర్మల్ ప్లాంట్‌లో మంటలు చెలరేగి కాలిపోయిన విషయం గోప్యంగా ఉంచడం వెనుక అనుమానం ఉందని, సమగ్ర విచారణ జరపాలని అధికారులను డిమాండ్ చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్

కాంగ్రెస్‌లో చేరిన యువకులు

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా యువ కులు చేశారు. మండల కేంద్రం లోని చెందిన బీఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు 100 మంది కాంగ్రెస్ నాయకుడు శ్రీనుబాబు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీతోపాటు పలువురు ప్రజాప్రతి నిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులను కాపాడుతుంది కేసీఆర్

రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి సంస్థలో వారసత్వ ఉద్యో గాలను పోగొట్టి కార్మికులను కష్టా లు పాలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని, కార్మికులను కంటికి రెప్ప లాగా కాపాడుతుంది సీఎం కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఆర్జీ-1 పరిధి జీడీకే 2వ ఇంక్లైన్ వద్ద ఆయన ప్రజా అంకిత యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను, కారుణ్య నియామకాల పేరుతో పునరుద్దరించింది తెలంగాణ ప్రభుత్వామన్నారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న బీఆర్ఎస్ ప్రభు త్వం ఉంటేనే సింగరేణి గనులకు, కార్మికులకు మనుగల సాధ్య మౌతుందని అన్నారు. టీబీజీకేఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్య, నూనె కొంరయ్య, గండ్ర దామోదర్ రావు, మాదాసు రామమూర్తి, వైస్ ఎంపీపీ ఎర్రం స్వామి, తదితరులున్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

● కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్

నవతెలంగాణ-గోదావరిఖని:
కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ రామగుండం అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. లక్ష్మీనగర్‌లోని వీరాంజనేయ హమా లీ సహకార సంఘం అధ్యక్షుడు పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో హమాలీ, అసంఘటిత కార్మికు లు రామగుండం నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దాదాపు గా 25 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో పుట్టిన బిడ్డ గా నిరంతరం పోరాటం చేస్తూ, ఈ ప్రాంతానికి మం చి చేయాలనే ఒక తపనతో నిరంతరం ఈ ప్రాంతంలో ఉన్న సమస్యలపై పోరాటం చేసుకుంటూ నా దష్టికి వచ్చినటువంటి సమస్య ఏదైనా సహాయపడుతూ ముందుకు పోతు న్న అని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

ఐవోసీ లారీ డ్రైవర్స్ హెల్పర్స్‌ను కలిసిన రాజ్ ఠాకూర్
ఐవోసీ హిందుస్థాన్ పెట్రోలియం లారీ డ్రైవర్స్, హెల్పర్స్‌ను గురువారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిశారు. పేద ప్రజల పక్షాన నిలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, చేతి గుర్తుకు ఓటు వేసి ఈసారి గెలిపించాలని కోరారు.

జీడీకే 1,3వ ఇంక్లైన్‌లో 54వ వార్షిక రక్షణ పక్షోత్సవాలు

నవతెలంగాణ-గోదావరిఖని:
సింగరేణి ఆర్జీ-1 పరిధిలోని జీడీకే 1,3వ ఇంక్లైన్‌లో సింగరేణి స్థాయి 54వ రక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. రక్షణ పక్షోత్సవా లకు ముఖ్య అతిథులుగా జీఎం (పీఅండ్‌పీ) కార్పొరేట్ జి.నాగేశ్వర రావు, ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ హాజరై రక్షణ జెండా ను ఆవిష్కరించారు. ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్షణ పక్షోత్సవాలు సింగరేణి వ్యాప్తంగా ఈ నెల 26 నుంచి నవంబర్ 03 వరకు నిర్వహించబడుతాయని, ఈరక్షణ వారోత్సవా లను ప్రతి సంవత్సరం మనం మర్చిపో కుండా గుర్తు చేసేందుకు ఒక సమీక్ష లాంటిదని, ప్రతి ఒక్కరు రక్షణలో ముందుకు సాగుతూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధిస్తేనే సంస్థకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జీఎం సేఫ్టీ రీజియన్ సాంబయ్య, ఏరియా ఇంజనీరు రాంమూర్తి, ఏరియా సేఫ్టీ అధికారి బండి సత్యనారాయణ, ఏజెంట్ బానోతు సైదులు, కాలరీ మేనేజర్ రమేశ్ బాబు, శ్రీనివాస్ రావు, ప్రదీప్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జీఎం చింతల శ్రీనివాస్

నవంబర్ 5న గుంటూరులో మేజిక్ ఫెస్టివల్

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:
గుంటూరులోనిశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో నవంబర్ 5న ఏపీ మెజిషియన్స్ అసోసి యేష న్ ఆధ్వర్యంలో 39వ ఇంద్రజాల మహోత్సవం 'అమరావతి మేజిక్ ఫెస్టివల్' నిర్వహించనున్నట్లు అసోసి యేషన్ అధ్యక్షుడు జేవిఆర్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎల్ ప్రసాద్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాధ్యుడు మేజిక్ రాజా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మంలో పాల్గొనదానికి ఈనెల 28వ తేదీలోగా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, స్పాట్ రిజిస్ట్రేషన్ లేద ని, ఆసక్తి కలిగిన వారు మరిన్ని వివరాలకు 9490639764,9866944569 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.



బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యులుగా ఆకుల సత్యనారాయణ

నవతెలంగాణ-గోదావరిఖని:
రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వ య కమిటీ సభ్యులుగా ఆకుల సత్యనారాయణ నియా మ కం అయ్యారు. ఈ మేరకు ఆయనను నియమిస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియా మకపు పత్రాన్ని అందజేశారు. పార్టీ విస్తరణకు పాటు పడటంతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవే యటంలో ముందుండాలని ఆకాంక్షించారు. రామ గుండం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులుగా తన నియామకానికి సహకరించిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కి, నియమించిన ఎమ్మెల్యే చందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


నియామకపు ఉత్తర్వులు అందజేస్తున్న ఎమ్మెల్యే

గ్రామశాఖ అధ్యక్షుడికి పరామర్శ

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలం మచ్చపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ల పల్లి కుమార్ తండ్రి తాళ్లపల్లి రా యమల్లు ఇటీవల మరణిం చగా, వారి కుటుంబ సభ్యులను గురువారంమంథని శాసన సభ్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుం బాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

బీజేపీ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండల మ చ్చపేట గ్రా మ బీజేపీ బూత్ అధ్య క్షుడు గొర్ల సందీప్ నాన మ్మ గొర్ల మ ల్లవ్వ అకాల మరణం చెందడంతో మంథని నియోజకవర్గ బీజేపీ నాయకుడు సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబాన్ని బీజేపీ మండల నాయకులు పరా మర్శించారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


పరామర్శిస్తున్న బీజేపీ నాయకులు

ఎన్నికల విధులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలి

● కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్

నవతెలంగాణ -పెద్దపల్లి : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యం లో ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్య వేక్షణ కేంద్రంలో ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహిం చాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పిస్తూ పారదర్శ కంగా ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తన నియమావళిని, నిబంధన లను రూపొందించిందని వాటిని నిష్పక్షపాతంగా అమలు చేయడం మన కర్తవ్యమని అన్నారు. సమీకృత ఫిర్యాదు కేంద్రానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీవిజిల్ యాప్, జాతీయ గ్రీవెన్స్ సెల్, సామాజిక మాధ్యమాలలో, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ నుంచి వచ్చే ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో ఉన్న బృందాలకు తెలియజేసి వాటి పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి, జిల్లా ఉపాధి అధికారి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలన్నీ సంఘాల ద్వారా చేయడమే లక్ష్యం

- ప్రతి ఒక్కరికి పంట రుణాలు ఇవ్వాలనేదే నాబార్డ్ ధ్యేయం
- కమర్షియల్ బ్యాంకుకు ధీటుగా కేడీసీసీ
- కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్‌రావు


రైతులకు రుణాల చెక్కులు అందజేస్తున్న కొండూరు రవీందర్‌రావు

నవతెలంగాణ - జమ్మికుంట

బ్యాంకుల్లో జరిగే లావాదేవీలన్నీ సింగిల్ విండో కార్యాలయం ద్వారా జరిపిస్తూ రైతులకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్‌రావు అన్నారు. గురువారం స్థానిక కేడీసీసీ బ్యాంకును సందర్శించారు. లావాదేవీల గురించి బ్యాంకు మేనేజర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బ్యాంకు ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టెక్నాలజీ పరంగా భారతదేశంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో మొదటిసారిగా కంప్యూటరైజడ్ చేసిన రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. రైతులకు సేవల విషయంలో తెలంగాణ ఒక మోడల్‌గా ఎంపికైన తర్వాత దేశంలోని రాష్ట్రాలలో కేంద్ర మంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. ప్రాథమిక సహకార సంఘాలు బ్యాంకుకు బ్రాంచిలా పనిచేయాలన్నది మా సంకల్పం అని చెప్పారు. తెలంగాణ మోడల్ అనే పేరు వచ్చిందని దీంతో నీతిఅయోగ్ మన దగ్గరకు వచ్చిందని చెప్పారు. కమర్షియల్ బ్యాంకు ధీటుగా కేడీసీసీ ముందుకు వెళ్తుందన్నారు. వ్యవసాయానికి సంబంధించిన అవసరాలతో పాటు, ఇతర అవసరాలకు లోన్స్ ఇస్తున్నామని తెలిపారు. చదువుకున్న యువతకు స్వయం ఉపాధి కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. రూ.40వేల కోట్ల లావాదేవీలు చేస్తున్నామన్నారు. తనుగుల, ధర్మారం సొసైటీలు కేడీసీసీలో కలపడం అభినందనీయమన్నారు. మల్యాల, భోగంపాడు సొసైటీలు కూడా ఈ బ్యాంకులో విలీనం కాబోతున్నాయన్నారు. 72 బ్రాంచీలు కేంద్ర సహకార సంఘంలో ఉన్నాయన్నారు. దేశంలో మెడిసిన్, ఐఐటి చదివే విద్యార్థులకు 25లక్షల రుణాలు ఇస్తున్నామని, ఇప్పుడు దానిని రూ.50లక్షల వరకు పెంచుతున్నట్టు తెలిపారు. మహిళలకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందజేస్తున్నామన్నారు. ఏ కొత్త స్కీము తీసుకొచ్చిన దేశంలో పైలెట్ ప్రాజెక్టుగా కరీంనగర్ బ్యాంకులో అమలు చేస్తున్నారని అన్నారు. సమీకృత వ్యవసాయం, గొర్రెలు, మేకలు, కోళ్ళు, చేపల కోసం చొప్పదండిలో ఒక రైతుకు రూ.రెండు కోట్లా 70లక్షలు రుణమిస్తే సంవత్సరములోనే అతని ఆదాయం రెట్టింపు అయ్యిందని చెప్పారు. పంట రుణాలు లేని ప్రతి ఒక్కరికి ఇవ్వాలనేదే నాబార్డ్ లక్ష్యమన్నారు. అనంతరం వ్యవసాయ రుణాలు మాఫీ అయిన వారికి కొత్త రుణాల చెక్కులను రైతులకు ఆయన అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు జిల్లా ఉపాధ్యక్షుడు పింగిలి రమేష్, ధర్మారం సొసైటీ అధ్యక్షుడు కట్టంగూరి శ్రీకాంత్‌రెడ్డి, హమాలీ సంఘం మండల అధ్యక్షుడు ఓల్లాల శ్రీనివాస్‌గౌడ్, బ్యాంక్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికేనా కేబుల్ బ్రిడ్జి..?

- నాణ్యత ప్రమాణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించాలి
- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ
- నాయకులతో కలిసి పరిశీలన..


బ్రిడ్జిపై దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ - కరీంనగర్

కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికేనా కేబుల్ బ్రిడ్జి నిర్మించారా అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. ప్రారంభించి సంవత్సరం పూర్తికాకముందే పగుళ్లు ఏర్పడడం, కుంగిపోవడం, తారు రోడ్డు చెడిపోవడం, మానేరు రివర్ ఫ్రంట్‌లో చెక్ డ్యాములు కొట్టుకపోవడం లాంటివి కండ్లకు కట్టినట్టుగా కనబడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కనబడడం లేదా అని ప్రశ్నించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే బ్రిడ్జిలు ఏ విధంగానైతే కూలిపోతాయో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కూలిపోక తప్పదని అన్నారు. కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలని, సదరు కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేబుల్ బ్రిడ్జిని గురువారం సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పశ్య పద్మ, ఈటీ నర్సింహా, జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ.. కేబుల్ బ్రిడ్జిని చూస్తుంటే పైన పటారం లోన లొటారం లాగా ఉందన్నారు. పైపై మెరుగులతో నిర్మాణం చేపట్టి అందంగా సుందరీకరణ చేసామని ఎన్నికల్లో లబ్ధి పొందాలని అత్యుత్సాహంతో త్వరగా పూర్తి చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజలకు ఏదో మేము ఆహ్లాదకర వాతావరణం సృష్టించామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని అన్నారు. కేబుల్ బ్రిడ్జిని చూస్తుంటే కేసీఆర్, కేటీఆర్ తెల్ల జుట్టుకు నల్ల రంగు వేసుకున్నట్టు ఉందని అంత మాత్రాన దాని అసలు రంగు బయటపడక మానదని అన్నారు. ప్రమాదవశాత్తు బ్రిడ్జి కూలిపోతే అనేక మంది ప్రాణాలు కోల్పోతారనే ఉద్దేశంతోనే జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయాలని డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ నగరాన్ని స్మార్ట్ సిటీలో భాగంగా సుందరీకరణ పేరుతో చేపట్టిన పనుల్లో నాణ్యతా లోపం కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దోచిపెట్టడానికే ఉందని, ఇలాంటి నాసిరకం పనులను చేస్తున్న పట్టించుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. సమగ్రమైన విచారణ జరిపించి సదరు కాంట్రాక్టర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, బండ రాజిరెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని తిరుపతి, పైడిపెల్లి రాజు, కిన్నెర మల్లవ్వ, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, నలువాల సదానందం, బ్రామండ్లపెల్లి యుగేందర్, బోనగిరి మహేందర్, మచ్చ రమేష్, కంది రవీందర్ రెడ్డి, బూడిద సదాశివ, సీపీఐ, ఏఐటీయూసీ, మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు కొట్టే అంజలి, తంగేళ్ల సంపత్, మామిడిపెల్లి హేమంత్, నునావత్ శ్రీనివాస్, న్యాలపట్ల రాజు, కనకం నరేష్, కాల్వ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి భద్రత చెక్కులు అందజేత


చెక్కు అందిస్తున్న పోలీస్ కమిషనర్

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం : కరీంనగర్ పోలీసు కమిషనరేట్‌లోని కేశవపట్నం పోలీస్ స్టేషన్‌లో పనిచేసే హెడ్ కానిస్టేబుల్ కె.వరంధాములు ఈ సంవత్సరం జూన్ 27న గుండెపోటుతో మృతిచెందాడు. ప్రభుత్వం భద్రత పథకం కింద మంజూరు చేసిన రూ.8లక్షలు, కార్పస్ ఫండ్ రూ.50వేల ఆర్థిక సహాయ చెక్కులు ఆయన భార్య శ్యామల, ఇద్దరు పిల్లలకు గురువారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు అందజేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి ముని రామయ్య, సీనియర్ అసిస్టెంట్ నల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, సెక్షన్ క్లర్క్ రహెన సుల్తానా పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలకు పారమిత విద్యార్థి

నవతెలంగాణ - కరీంనగర్


విద్యార్థిని అభినందిస్తున్న పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు

ఈ నెల 27 నుంచి నవంబర్ 5వరకు జరిగే ఎన్‌సీసీ ఇంటర్ గ్రూప్ పోటీలలో 9వ తరగతి విద్యార్థిని జోగుల శ్రీహిత ప్రాతినిథ్యం వహిస్తున్నదని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలాజీ తెలిపారు. హైదరాబాద్ లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్‌సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటర్ గ్రూప్ పోటీలలో (ఐజీసీ-ఆర్డీసీ) సాంస్కృతిక, కవాతు, ఫ్లాగేరియా, ప్రధానమంత్రి ర్యాలీ లాంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆదిలాబాద్, గజ్వేల్‌లో నిర్వహించిన ఇంటర్ బెటాలియన్ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి ఇంటర్ గ్రూప్ పోటీలకు ఎంపికైనదని 9వ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియల్ లాట్రిమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్ గ్రూప్ పోటీలలో పాల్గొనబోతున్న జోగుల శ్రీహిత పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోద రావు, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఏస్ఓడీ తిరుపతి రావు, ఎన్‌సీసీ అధికారి రాం సాయి, ఎక్స్ సర్వీస్ మెన్ రమేష్, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

సీఐటీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ - హుజురాబాద్


సభ్యత్వం తీసుకుంటున్న కార్మికులు

సీఐటీయూ అనుబంధం రైస్ మిల్ ఆపరేటర్స్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు రైస్ మిల్లుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కనీస వేతనాలు అందడం లేదన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, జనరల్ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అందించకుండా కార్మికులు ప్రమాదాల గురైతే యాజమాన్యాలపై ఆధారపడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైస్ మిల్లుల్లో వలస కార్మికులు నియమించుకొని వారిని శ్రమదోపిడీకి గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు ఎలాంటి పని భద్రత లేకుండా పోతుందని, అందరు సంఘటితమై సీఐటీయూ సభ్యత్వం పొంది వారి సమస్యలు పరిష్కారం చేసుకోవాలని, ఐక్యంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో ఆపరేటర్ యూనియన్ అధ్యక్షుడు ప్రతాప శ్రీనివాస్, సమ్మయ్య రవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంలకు సమీక్ష, సమావేశం



నవతెలంగాణ - కరీంనగర్: కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో కరీంనగర్, హుజూరాబాద్ డివిజన్ ఏఎన్ఎంలకు సమీక్ష, సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భవతుల పేర్లు నమోదు చేయించాలని, సాధారణ కాన్పులకు ప్రోత్సహించి, 100 శాతం ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రసవాలు జరిగే విధంగా కృషిచేయాలని ఆదేశించారు. వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పించి, 100 శాతం వ్యాధి నిరోధక టీకాలు వేసేలా చూడాలన్నారు. సబ్ సెంటర్ రిజిస్టర్లను మెయింటెన్ చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.లలితాదేవి తెలిపారు. సమావేశంలో డీఐఓ డాక్టర్ సాజిదా అతహరి, పీఓ డాక్టర్ సనా జవేరియా, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి గులాబీ గూటిలో ఐక్యతారాగం

- ఏకమైన 'మాజీలు'.. ముమ్మరంగా ప్రచారం
- ఫలించిన సుంకె ప్రయత్నాలు

నవతెలంగాణ-గంగాధర

గులాబీ గూటిని వీడలేక, మరో పార్టీలో చేరలేక నిన్న మొన్నటి వరకు సుంకెకు దూరంగా ఉన్న బీఆర్ఎస్ తమ్ముళ్లు ఐక్యతారాగం వినిపిస్తున్నారు. తమను పట్టించుకోలేదని కొందరు అంటుంటే.. మరికొందరు తమకు ఏం చేశాడంటూ సుంకెపై అలకబూని గుర్రుగా ఉన్న మాజీలు మళ్లీ గులాబీ కండువాలు కప్పుకుని పల్లెల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. చొప్పదండి బీఆర్ఎస్ టిక్కెట్టు ఖరారైన ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అలకబూనిన వారిని చేరదీసి బుజ్జగించడంతో మళ్లీ కారుకు దారిచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలోని ఆయా మండలాలు, గ్రామాల్లో రెండు, మూడు దశాబ్దాలు ప్రజాప్రతినిధులుగా వెలుగు వెలిగిన మాజీలైన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటూ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారనే ప్రచారం జోరుగా సాగింది. పార్టీ కార్యక్రమాల సమాచారం ఇవ్వడం లేదని కొందరు అంటుంటే, మరికొందరు తమను ఎమ్మెల్యే సుంకె పట్టించుకోవడం లేదంటూ అలకబూనిన మాజీలే అధికమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ ఖరారై ప్రచారం జోరుగా సాగుతున్నా ఇండ్లకే పరిమితమైన మాజీలు ప్రచారానికి దూరంగా ఉంటూ వేచి చూసే ధోరణిని అనుసరించారు. బీఆర్ఎస్ పార్టీ మండల బాధ్యులు, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై గుర్రుగా ఉన్న మాజీలు ఇటీవలే గంగాధర మండలంలోని ఓ గ్రామంలో సమావేశమై భవిష్యత్తు కార్యాచరణపై సమాలోచనలు సాగించినట్టు ప్రచారం సాగింది. గ్రామాల్లో మంచి పట్టు, పలుకుబడి గల మాజీ ప్రజాప్రతినిధులు ఎన్నికల ప్రచారానికి దూరంగా ఉండడం వల్ల సుంకె రవిశంకర్‌కు నష్టం వాటిల్లే అవకాశాలు కనిపించాయి. తమకు పార్టీ క్యాడర్ నుండిగాని, సుంకె నుండిగాని ఆహ్వానం అందకపోతుందా అని వేచి చూసే ధోరణిని అనుసరించిన మాజీలు అనుకున్నట్లే జరిగిపోయింది. గుర్రుగా ఉన్న మాజీలు, కొందరు ప్రస్తుత ప్రజాప్రతినిధులను సంధానకర్తలు చేరదీసి సుంకె సమక్షంలో రాజీ కుదిర్చారు. దీంతో మళ్లీ సుంకెపై గుర్రుగా ఉన్న మాజీలు, అలకబూనిన ప్రజాప్రతినిధులు ట్రాక్‌పైకి చేరి గులాబీ కండువాలు బుజానేసుకుని ఎవరి పల్లెలో వారు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. నిన్న మొన్నటి వరకు ఒకలా, నేడు మరోలా వ్యవహరిస్తున్న మాజీలను చూస్తున్న జనం ఎన్నికల మహిమ ఇలానే ఉంటుందంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చేసిన ప్రయత్నాలు ఫలించి యథావిధిగా అన్ని వర్గాల ప్రజాప్రతినిధులు, మాజీలు ఏకమై తిరుగుతున్న తీరు చూపరులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది.